“నిశ్చయంగా, ఈ లోకంలో ప్రజలను హింసించేవారిని అల్లాహ్ శిక్షిస్తాడు.”

హిషామ్ ఇబ్న్ హకీమ్ ఇబ్న్ హిజామ్ రదియల్లాహు అన్హుమా ఇలా ఉల్లేఖిస్తున్నారు: ఆయన సిరియాలో ఉన్నపుడు, ఒకసారి ఎండలో నిలబెట్టబడిన కొంతమంది నబాటేనియన్లను దాటుకుంటూ వెళ్ళవలసి వచ్చింది. ఆయన అక్కడ ఉన్న వారిని “వారి విషయం ఏమిటి?” అని ప్రశ్నించారు. దానికి వారు: “జిజియా చెల్లించనందుకు వారు నిర్బంధించబడినారు” అని బదులిచ్చినారు. అప్పుడు హిషామ్ రదియల్లాహు అన్హు ఇలా అన్నారు: “నేను సాక్ష్యమిస్తున్నాను, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నిశ్చయంగా నేను విన్నాను; ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: “నిశ్చయంగా, ఈ లోకంలో ప్రజలను హింసించేవారిని అల్లాహ్ శిక్షిస్తాడు.” [ప్రామాణికమైన హదీథు] [ముస్లిం నమోదు చేసినారు:]

హిషాం బిన్ హాకిం బిన్ హిజాం రదియల్లాహు అన్హుమా సిరియాలో ఉండగా, ఒకసారి మండుతున్న ఎండలో నిలబడి ఉన్న కొంతమందిని దాటుకుంటూ వెళ్ళినారు. వారిని గురించి ఆయన వాకబు చేసినారు. వారు చెల్లించగలిగిన స్థితిలో ఉన్నప్పటికీ, జిజియా పన్ను చెల్లించనందుకు వారు ఆ మండుతున్న ఎండలో నిలబెట్టబడినారు అని ఆయనకు తెలియజేయడం జరిగింది. అది విని హిషామ్ రదియల్లాహు అన్హు ఇలా అన్నారు: “”నేను సాక్ష్యమిస్తున్నాను, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: “నిశ్చయంగా, ఈ లోకంలో ప్రజలను అన్యాయంగా, ఎటువంటి హక్కు లేకుండా హింసించేవారిని అల్లాహ్ శిక్షిస్తాడు.”

http://www.sunnah.global/hadeeth/te/show/8888